

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య

## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య**

జనగామ చౌరస్తా, నవంబర్ 16 : ఎన్నికల నిర్వహణ, విధులపై సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గాల సెక్టోరల్ అధికారులు, ఎన్నికల సిబ్బందికి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) మేనేజ్‌మెంట్‌పై మాస్టర్ ట్రెయినర్స్‌చే పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ప్రాక్టికల్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగయ్య మాట్లాడు తూ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్స్ కే రాజమణి ఐఏఎస్, రవిశ్ గుప్తా ఐఏఎస్, పోలీసు అబ్జర్వర్ సుజిత్ కుమార్ ఐపీఎస్, డీసీపీ సీతారాంతో కలిసి ఎన్నికల అధికారి శివలింగయ్య రెండో విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియను జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ సిబ్బందికి కేటాయించారు. మాస్టర్ ట్రెయినర్స్‌చే వీరందరికీ శిక్షణ ఇవ్వనున్నట్లు శివలింగయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, రిటర్నింగ్ అధికారి మురళీ కృష్ణ, నోడల్ అధికారులు అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే ఎన్‌కౌంటర్లు

- **చర్చల పేరుతో నక్సలైట్లను హతమార్చిన నాటి సీఎం వైఎస్**
- **వాస్తవాలను వక్రీకరిస్తున్న టీ-పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర**
- **బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి వెల్లడి**



బహిరంగ సభ ఏర్పాట్లపై నాయకులకు సూచనలిస్తున్న కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 16 : కాంగ్రెస్ పాలనలోనే అత్యధిక ఎన్‌కౌంటర్లు జరిగాయని, నాటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చర్చల పేరుతో నక్సలైటన్లను ఆహ్వానించి అనేక మందిని హతమార్చారని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఈ నెల 20న సీఎం కేసీఆర్ నేతృత్వంలో స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివారెడ్డిపల్లి శివారులో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లుతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు నక్సలైట్లను చర్చల పేరుతో పిలిచి వారి కదలికలను, వారి స్థావరాలను తెలుసుకుని ఎన్‌కౌంటర్లలో అనేక మందిని చంపించారని అన్నారు. దీనికి టీ-పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్లలో చనిపోయిన వారికి రేవంత్‌రెడ్డి, ఇందిర బాధ్యత వహించాలన్నారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రి గా ఉన్నప్పుడు అక్కడక్కడ ఎన్‌కౌంటర్లు జరిగి ఉండవచ్చు తప్ప స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో జరిగినట్లు ఆరోపణలు చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనన్నారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలన్నారు.

**ఆత్మ బలిదానాలకు కాంగ్రెస్ బాధ్యత వహించాలి**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో యువకుల ఆత్మబలిదానాలకు కాంగ్రెస్ బాధ్యత వహించాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. 2009లో తెలంగాణపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అనంతరం వెనుకడుగు వేయడంతో ఆందోళనకు గురైన అనేక మంది యువకులు ప్రాణత్యాగాలు చేశారని తెలిపారు. సబ్బండవర్గాల ప్రజలు, ఉద్యమ నేత కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. 2009లోనే రాష్ట్రం ఇచ్చి ఉంటే ఇన్ని ఆత్మబలిదానాలు జరిగేవి కావని పేర్కొన్నారు. ఓటుకు నోటు కేసులో జైలుకెళ్లి ఊచలు లెక్కపెట్టిన రేవంత్‌రెడ్డిని గతిలేక కాంగ్రెస్ అధిష్ఠానం టీ-పీసీసీ అధ్యక్షుడిగా నియమించిందని శ్రీహరి ఎద్దేవా చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను, బిల్డర్లను బెదిరిస్తూ డబ్బులు దండుకునే రేవంత్‌రెడ్డి ఉన్నత పదవులకు సరిపోయే వ్యక్తి కాదన్నారు. ఇలాంటి వ్యక్తికి తనను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.

**అవగాహన లేకుండా మాట్లాడుతున్న ఇందిర**

తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి పోలీసు కేసులు లేవని, నిజాయితీగా ప్రజలకు సేవలందించిన తనపై కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అవగాహన లేకుండా ఆరోపణలు చేస్తున్నారని కడియం శ్రీహరి అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఇందిరపై రఘునాథపల్లి మండలంలో ఎన్ఆర్ఐకి చెందిన ఓ డాక్టర్‌కు భూమి ఇప్పిస్తానని చెప్పి రూ.4.25 కోట్లు తీసుకుందని ఆరోపించారు. భూమి ఇవ్వకపోవడంతో ఆమెపై కేసు నమోదైందని, ఈ కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్నదన్నారు. కాంగ్రెస్ నాయకులను నమ్మి ఓటు వేస్తే తెలంగాణలో కరెంటు ఉండదని, సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందన్నారు. అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ నెల 20న జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున్న ప్రజలు, పార్టీ శ్రేణులు తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎంపీపీ కందుల రేఖ, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, చేపూరి వినోద్, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేశ్, సింగపురం జగన్, సర్పంచ్‌లు తాటికొండ సురేశ్‌కుమార్, పోగుల సారంగపాణి, కందుల శ్రీలత, నగరబోయిన మణెమ్మ, ఎంపీటీసీలు గుర్రం రాజు,కనకం స్వరూప, బూర్ల లత, నెలమంచి శైలజా అజయ్‌రెడ్డి, గన్ను నర్సింహులు, వెంకటస్వామి, కూడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, రాపోలు మధుసూదన్‌రెడ్డి, తోట వెంకన్న, సొసైటీ డైరెక్టర్ తోట సత్యం, నాయకులు అక్కనపల్లి బాలరాజు, గట్టు రమేశ్, మార్కెట్ డైరెక్టర్ చిగురు సరిత, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్మకంటి నాగరాజు, హఫీజ్, నాయకులు సంపత్‌రాజ్, మ్యాకల శ్రీకాంత్, తెల్లాకుల రామకృష్ణ, ఆకుల నర్సయ్య, హిమబింధు, ఆకారపు అశోక్, మారపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

# రేవంత్.. బీసీలంటే ఇంత చులకనా..?

- **అహంకారపు మాటలు బంద్ చెయ్**
- **జనగామలో గెలిచేది బీఆర్ఎస్ పార్టే**
- **బీఆర్ఎస్ సీనియర్ నేత బక్క నాగరాజు**



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత బక్క నాగరాజు

జనగామ, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ) : 'రేవంత్‌రెడ్డి నీకు బీసీలంటే ఇంత చులకన భావమా..? రాజకీయాల్లో ఇంత అహంకారపు మాటలు మంచిది కాదు ఇకనైనా బంద్ చెయ్..జనగామలో భారీ మెజార్టీతో గెలిచేది బీఆర్ఎస్ పార్టే..పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇక్కడ కాబోయే ఎమ్మెల్యే రాసిపెట్టుకో..' అని బీఆర్ఎస్ సీనియర్ నేత బక్క నాగరాజు స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జనగామలో జరిగిన కాంగ్రెస్ సభలో రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, మీ సభను కాంగ్రెస్ అభ్యర్థి కోసం కాదు.. ఒక సీనియర్ బీసీ నేత పొన్నాల లక్ష్మయ్యను తిట్టేందుకే పెట్టినట్లు ఉందని మండిపడ్డారు. ధరణి వచ్చిన తరువాత దొరల చేతికి భూమి వెళ్లిందంటున్నావ్.. 100 ఏండ్ల నుంచి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టా ఇవ్వంది మీరు కదా? అని ప్రశ్నించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. ఇవి స్థానిక సంస్థల ఎన్నికలు కాదని, శాసనసభ ఎన్నికలన్నారు. రాష్ట్రంలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఏ నియోజకవర్గం నుంచైనా ఎమ్మెల్యేగా పోటీ చేసే హక్కు ఉంటుందని, దానికి స్థానికులే అయ్యుండాలన్న అవసరం లేదన్న ఇంగితం కూడా లేని వ్యక్తి జనగామ అభ్యర్థిగా ఉండటం సిగ్గుచేటన్నారు. ఆ మాటకు వస్తే రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో ఏవిధంగా స్థానికుడని వెళ్లి అక్కడ ఎట్లా పోటీ చేస్తున్నారో ముందుగా అది తెలుసుకోవాలని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జనగామకు ఏం చేశారో చెప్పకుండా ప్రజలు ఎట్లాగు తనను నమ్మడంలేదని లోకల్-నాన్ లోకల్ అనే అవాస్తవ ప్రచారాన్ని చేస్తున్నారని మండిపడ్డారు. చైతన్యవంతులైన ప్రజలు విద్యావంతుడు, సీఎం కేసీఆర్‌కు సన్నిహితంగా ఉండే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ సుంకరనేని రఘు, నాయకులు ఆకుల సతీష్, చింతకింది మల్లేష్, ఎండీ మాజీద్, సౌడ మహేశ్, రఘు ఠాకూర్, కొలనుపాక శివరాజ్, ఈగం శ్రీనివాస్, కొండా కిరణ్, కే రాము పాల్గొన్నారు.

## ఆపదలో అండగా 'పల్లా'

**తమ దవాఖానలో ఉచిత వైద్య సేవలు**



చికిత్స పొందుతున్న దయాకర్

జనగామ చౌరస్తా, నవంబర్ 16 : ఆపదలో ఉన్నవారికి బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆపన్న హస్తం అందిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉన్న తమ సొంత ఆసుపత్రి నీలిమలో ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటున్నారు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో జనగామ నుంచి ఎర్రగొల్ల పహాడ్ గ్రామానికి వెళ్తున్న దయాకర్‌ను వడ్లకొండ బైపాస్ వద్ద ఆటో ఢీకొట్టింది. దీంతో దయాకర్ తలకు, మోకాళ్లకు తీవ్ర గాయాలై రక్తస్రావం జరిగింది. దయాకర్ ప్రాణాపాయ స్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి వెంటనే స్పందించారు. ప్రత్యేక అంబులెన్స్‌లో తన సొంత ఆసుపత్రి నీలిమకు తరలించి మెరుగైన వైద్య చికిత్సనందించారు. ప్రస్తుతం దయాకర్ ఆరోగ్యం నిలకడగా ఉండడంతో అతడి కుటుంబ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## జోరుగా పల్లా ఎన్నికల ప్రచారం



పల్లాకు స్వాగతం పలుకుతున్న స్థానికులు

జనగామ చౌరస్తా, నవంబర్ 16 : బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువారం సాయంత్రం నుంచి రాత్రి వరకు పట్టణ కేంద్రంలోని ఒకటో వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక వార్డు ప్రజలు పల్లాకు మంగళహారతులతో స్వాగతం పలికారు. కన్నారపు రాహుల్ మిలింద్, అరుణ్ మిలింద్ అనే చిన్నారులు 'మా భవిష్యత్ అభివృద్ధి ప్రదాత డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి అపూర్వ స్వాగతం' అంటూ వినూత్న రీతిలో ప్లకార్డులను ప్రదర్శించి పల్లాను ఆకట్టుకున్నారు. విద్యార్థులు చదువుకోవడానికి లైబ్రరీ కావాలని చిన్నారులు కోరడంతో ఏర్పాటు చేయిస్తానని పల్లా హామీ ఇచ్చారు. అనంతరం మాజీ కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్ నివాసంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి కల్లెపు ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, కల్యాణ్, వినయ్, కృష్ణ, సాయి, రాజేశ్, సూర్య, అజయ్, లవకుమార్, విజయ్, రాజు మరో 50 మంది కార్యకర్తలు పల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పల్లా మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, నాయకులు బండ యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Need an Accountant (1-2 years Experience) and Pharmacist (0-2years) for reputed Hospital in Hanamkonda. Cont: 7337222096.
NTW-322861

WANTED

jobs Apply Now!

★మీరు మీ గ్రామంలో 10th , ఇంటర్, డిగ్రీ, చదివి ఖాళీగా ఉన్నారా? ఈ అవకాశం మీసోసం. సంప్రదించండి।। సెల్: 6281277956
NTK-322140

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565